## 48 విద్యుత్ కెపాసిటర్ బ్యాంకులు

- విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్‌కుమార్

మంచిర్యాలటౌన్, జూలై 23 : వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ఎన్‌పీడీసీఎల్ మంచిర్యాల సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు 48 కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేసినట్లు ఎస్ఈ శ్రావణ్‌కుమార్ తెలిపారు. మరో నాలుగు త్వరలోనే ఏర్పాటు చేస్తామని వివరించారు. వోల్టేజీలో హెచ్చు తగ్గులు లేకుండా ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. కెపాసిటర్ బ్యాంకుల ఏర్పాటు వల్ల సబ్‌స్టేషన్, విద్యుత్ లైన్లలో ఓవర్‌లోడ్ కాకుండా నియంత్రిస్తాయని పేర్కొన్నారు. సబ్‌స్టేషన్లలో 1ఎంవీఏఆర్, 2ఎంవీఏఆర్ కెపాసిటర్లు, అలాగే 11కేవీ లైన్లలో 600 కేవీఆర్ కెపాసిటర్లు అమర్చడం జరుగుతుందని, దీని వల్ల పవర్ ఫ్యాక్టర్ మెరుగుపడుతుందని వెల్లడించారు. వ్యవసాయ పంపుసెట్లు, పారిశ్రామిక ఫీడర్లలో లోవోల్టేజీ వల్ల మోటార్లు కాలిపోకుండా ఉంటాయని తెలిపారు. విద్యుత్ సరఫరా వ్యవస్థలో రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ ఘననీయంగా మెరుగుపర్చేందుకు ఈ కెపాసిటర్ బ్యాంకులు దోహదపడుతాయని తెలిపారు.

## 27, 28న ఏబీపీపీ రాష్ట్ర జనరల్ బాడీ, జాతీయ కార్యవర్గ సమావేశం

మంచిర్యాల అర్బన్, జూలై 23 : ఖమ్మం జిల్లాలోని మినెర్వా గ్రాండ్ హోటల్లో 27న అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ (ఏబీఏపీ) రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి పుల్లం రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 28న జాతీయ కార్యవర్గ సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. మహాసభ, జాతీయ కార్యవర్గ సమావేశాలకు ఏబీఏపీ జాతీయ అధ్యక్షుడు అయ్యప్పదాస్, ప్రధాన కార్యదర్శి బెల్లపు హరిప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశాలోల ఏబీఏపీ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు, రానున్న అయ్యప్ప స్వామి దీక్షా కాలంలో చేపట్టబోయే అధ్యాత్మిక సేవా క్యాక్రమాలపై, శభరిమల నిళక్కల్ (శివ కోయల్) సమీపంలో నిర్మించబోయే ఏబీఏపీ అన్నదాన ట్రస్ట్ భవన నిర్మాణపై, తెలంగాణాలో ఏబీఏపీ ఆధ్వర్యంలో నిర్వహించే అయ్యప్ప స్వామి మహా పడిపూజా మహోత్సవాలపై చర్చించనున్నట్లు వివరించారు. ఈ మహాసభకు అన్ని జిల్లాల నుంచి ఏబీఏపీ కార్యవర్గం సభ్యులు, అయ్యప్ప భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు చుంచు రాజకిరణ్, ప్రధాన కార్యదర్శి సంతోష్, కోశాధికారి బొడ్డు లచ్చన్న, పీఆర్‌వో భాస్కరి రాజేశం కోరారు.

## మత విద్వేషాలను రెచ్చగొట్టేవారిపై చర్యలు తీసుకోవాలి



చైర్మన్‌కు వినతిపత్రం అందిస్తున్న పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు

కాసిపేట, జూలై 23 : మత విద్వేశాలను రెచ్చగొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, క్రైస్తవుల మనోభావాలను కించపరుస్తున్న యూట్యూబ్ చానళ్లను నిషేధించాలని ఉత్తర తెలంగాణ పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్‌కు వినతిపత్రం అందించారు. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో క్రైస్తవులను విమర్శిస్తూ మనోభావాలను కించపరుస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శివ శక్తి, ధర్మరక్షణ తదితర కొన్ని మాధ్యమాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ ఈ విషయాన్ని సీఎం, డీజీపీ దృష్టికి తీసుకెళ్లి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ అసోసియేషన్ ఐపీఏఎంఆర్ ప్రెసిడెంట్ ఎస్ సామ్యూల్, ఉపాధ్యక్షుడు కే ప్రసాద్, జనరల్ సెక్రటరీ ఏసుదాస్, మండల ఇన్‌చార్జి రాజేశ్, టీపీఎఫ్టీ ప్రెసిడెంట్ మ్యాతువ్ ఎం జార్జ్, జనరల్ సెక్రటరీ బీ జోషి, కో ఆప్షన్ సభ్యుడు అనీల్ కుమార్, నాయకులు ముత్తినేని రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వర్‌రావుకు కవితాపురస్కారం

లక్సెట్టిపేట, జూలై 23 : లక్సెట్టిపేటకు చెందిన ప్రముఖ కవి లేదాళ్ల రాజేశ్వర్‌రావు నెల్లుట్ల కవితా పురస్కారం అందుకున్నారు. 'అమ్మకు ఒక జత చెప్పులు కొనాలి' కవితకు గాను లభించింది. విజయవాడకు చెందిన ముక్కెన రామసుబ్బయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని పౌర గ్రంథాలయంలో మంగళవారం నిర్వహించిన సభలో కూటికుప్పల సుబ్బారావు, పౌండేషన్ చైర్మన్ ముక్కెన శ్రీను, ప్రముఖ కథా రచయిత రాజారామ్మోహన్‌రావు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. సాహితీ స్రవంతి సభ్యులు ల్యాదాల గాయత్రి, నూటెంకి రవీంద్ర, రాచకొండ శ్రీనివాస్, గోపగాని రవీందర్, ముత్యం మల్లేశ్, కందుల తిరుపతి, లేదాళ్ల జయ, భారతి, తోటి కవులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## విజయవంతం చేయాలి

కాగజ్‌నగర్, జూలై 23 : హైదరాబాద్‌లోని ఎలీనగర్‌లో గల కేబీఆర్ కన్వెన్షన్‌లో ఈ నెల 26 నుంచి 28 వరకు జరిగే ఫొటో గ్రాఫర్ ఎక్స్‌పో ట్రేడ్ పో విజయవంతం చేయాలని ఫొటో, వీడియో గ్రాఫర్ యునియన్ నాయకులు కోరారు. కాగజ్‌నగర్ పట్టణంలోని మార్కెట్ ఏరియాలో మంగళవారం సంబంధిత గోడప్రతులను విడుదల చేశారు. ఫొటో, వీడియో గ్రాఫర్ల కోసం కొత్త కొత్త టెక్నాలోజీకి చెందిన కెమెరాలు, పరికరాలు ప్రదర్శనలో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కౌటాల, జూలై 23 : కౌటాల మండల కేంద్రంలోని శ్రీనివాస ఫొటో స్టూడియో వద్ద ఫొటో గ్రాఫర్ ఎక్స్‌పో ట్రేడ్ పో గోడ ప్రతులను ఆ సంఘం నాయకులు జీవన్, శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం తనాయకులు, మండల సంఘం నాయకులు పాల్గొన్నారు.

జన్నారం, జూలై 23 : జన్నారం మండల కేంద్రంలోని బాలాజీ ఫొటో స్టూడియో వద్ద మంచిర్యాల జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గని రవీందర్, ఎస్ రవి, మంచిర్యాల టౌన్ అధ్యక్షుడు నూనే సురేశ్, పోతు వేణు పోస్టర్‌ను విడుదల చేశారు. ఫొటో, వీడియో గ్రాఫర్లు హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

దండేపల్లి, జూలై 23 : దండేపల్లి మండలం మేదరిపేటలో మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేశారు. ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం కోశాధికారి శ్రీపతి రవి, జిల్లా ఉపాధ్యక్షుడు గోలి తిరుపతి, మండలాధ్యక్షుడు బోడకుంట మహేందర్, బొడ్డు చరణ్, రాజేందర్, కుమ్మరి వేణు, తాళ్ల కుమారస్వామి, శ్రీనివాస్, దిలీప్, రాజబాబు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి రూరల్, జూలై 23 : ఎంపీడీవో కారాయలయంలో ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ పోస్టర్ విడుల చేశారు. పట్టణ ఫొటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పట్టణాధ్యక్షుడు పసుల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మనిరాజ్, ఉపాధ్యక్షుడు ఆర్ సుజిత్, కార్యదర్శి పసుల రవి, ప్రచార కార్యదర్శులు కందుకూరి శ్రీకాంత్, రామసాని సురేందర్, కేశవేణి హరికృష్ణ, కార్య నిర్వహణ కార్యదర్శి జూపక సది, రవి, అంజి, రమణ, రాము, సాయి, జయశంకర్ పాల్గొన్నారు.

## పంట నష్ట పరిహారం చెల్లించాలి

కోటపల్లి, జూలై 22 : ప్రాణహిత ప్రవాహం వల్ల ముంపునకు గురైన పంటలకు ఎకరానికి రూ.20వేల చొప్పున పరిహారం చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. సిర్సా గామంలో ప్రాణహిత ప్రవాహంతో ముంపునకు గురైన పొలాలను మంగళవారం పరిశీలించారు. పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు దుర్గం అశోక్, పత్తి వెంకటకృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేశ్, బీజేపీ మండలాధ్యక్షుడు మంత్రి రామయ్య, ఉపాధ్యక్షుడు పెద్దింటి పున్నంచంద్, కాశెట్టి నాగేశ్వర్ రావ్, పానుగంటి మధు, జాడి తిరుపతి, చారి, శివకృష్ణ, శ్రీపాల్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో కార్యదర్శుల బదిలీలు

హాజీపూర్, జూలై 23 : మంచిర్యాల జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తూ పంచాయతీ రాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో 311 జీపీలుండగా, 68 జీపీ కార్యదర్శులను బదిలీచేశారు. హాజీపూర్ గ్రేడ్-1వ కార్యదర్శి నేరళ్ల శ్రీనివాస్ ఇదే మండలం లోని ముల్కల్ల గ్రామానికి, చెన్నూర్ మండలం ఆస్నాద్‌లో పని చేస్తున్న ఏ సత్యనారాయణ గ్రేడ్-1 కార్యదర్శి జైపూర్ మండలం గంగిపెల్లికి, తాండూర్ మండలంలో గ్రేడ్-1 కార్యదర్శి కే తపస్ కుమార్ బెల్లంపల్లి మండలంలోని చాకెపల్లికి, లక్షెట్టిపేట మండలంలో జెండా వెంకటాపూర్‌లో గ్రేడ్-2 కార్యదర్శి పూదరి నరేందర్ హాజీపూర్ మండలంలోని దొనబండకు, లక్షెట్టిపేట మండలం ఎల్లారం గ్రేడ్-2 కార్యదర్శి కొత్త సుజాత లక్షెట్టిపేట మండలంలోని దౌడపల్లికి, జైపూర్ మండలం ఇందారంలో గ్రేడ్-2 కార్యదర్శి ఆవునూరి సుమన్ ఇందారానికి, తాండూర్ మండలం కాసిపేట గ్రేడ్-2 పంచాయతీ కార్యదర్శి డీ దివాకర్‌ను తాండూర్‌కు, కాసిపేట మండలం పెద్దనపల్లి గ్రేడ్-2 కార్యదర్శి కే నాగరాజు హాజీపూర్ మండల కేంద్రానికి, దండేపల్లి మండలం గ్రేడ్-3 కార్యదర్శి వీ సత్యనారాయణ దండేపల్లి మండలం తాళ్లపేట నుంచి అదే మండలంలోని కన్నెపల్లికి, దండేపల్లి మండలంలోని వెల్గనూర్ గ్రేడ్-3 కార్యదర్శి పీ సత్తయ్య అదే మండలంలోని తాళ్లపేటకు, భీమిని మండలం కన్నెపల్లి గ్రేడ్-3 కార్యదర్శి సునంద దండేపల్లి మండలం ధర్మారావుపేటకు, మందమర్రి మండలం సారంగపల్లి గ్రేడ్-3 కార్యదర్శిగా పని చేస్తున్న కే వీరేందర్ అదే మండలంలోని అందుగులపేటకు, తాండూర్ మండలం ద్వారకపేట గ్రేడ్-3 కార్యదర్శి ఈ క్రాంతి కుమార్ కాసిపేట పెద్దనపల్లికి, నస్పూర్ మండలంలో గ్రేడ్-3 కార్యదర్శి సాదుల్లాను బెల్లంపల్లి మండలంలోని బుదాకూర్దుకు, బెల్లంపల్లి మండలం బుద్దారం గ్రేడ్-3 కార్యదర్శి బీ విద్యాసాగర్ కాసిపేట మండలంలోని లంబాడీతండా-(కే) కు, ఆవడం మండలంలోని నెన్నెల గ్రేడ్-3 కార్యదర్శి ఎన్ సతీశ్‌కుమార్‌ను బెలంపల్లి మండలంలోని లింగాపూర్‌కు, కోటపల్లి మండలం పిన్నారం గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శి వీ సుధాకర్‌ను అదే మండలంలోని కొల్లూరుకు, కోటపల్లి మండలం కొల్లూరు గ్రేడ్-3 కార్యదర్శిజీ మధూకర్‌ను అదే మండలంలోని పిన్నారం గ్రామానికి, నెన్నెల మండలం నందులపల్లెలో గ్రేడ్-3 కార్యదర్శి కే పద్మాంబను అదే మండలంలోని ఘన్‌పూర్‌కు బదిలీ చేశారు. బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శులు తక్షణమే విధుల్లో చేరాలని ఆదేశించారు.

## వివిధ మండలాల్లో ఎంపీవోలు..

హాజీపూర్, జూలై 23 : జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మండల పంచాయతీ అధికారులు (ఎంపీవో)లు బదిలీ అయ్యారు. 16 మండలాలకు చెందిన ఎంపీఓల్లో 10 మంది బదిలీ అవగా, వీరిలో 8 మంది మంచిర్యాల జిల్లాకు, ఇద్దరు రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీ అయ్యారు. భీమిని, కన్నెపల్లి, వేమనపల్లి మండలాలకు చెందిన ఎంపీవోల బదిలీ ప్రక్రియ మిగిలి ఉండగా, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి ఉమర్ షరీఫ్ బదిలీపై జిల్లాకు రాగా, జన్నారం మండలానికి కేటాయించారు. జిల్లాలో ఇప్పటికే ఎంపీవోలు బాధ్యతలు చేపట్టగా, మరో రెండు, మూడు రోజుల్లో ఖాళీగా ఉన్న మండలాలోల ఎంపీవోల నియామకం పూర్తి చేస్తామని డీపీవో వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఇందులోభీమారం ఎంపీవో శ్రీపతి బాపురావు జైపూర్‌కు.., మందమర్రి ఎంపీవో షేక్ సఫ్దర్ అలీ కాసిపేటకు.., లక్షెట్టిపేట ఎంపీవో ఎండీ అజ్మత్ అలీ చెన్నూర్.., దండేపల్లి ఎంపీవో బుగ్గారం శ్రీనివాస్ లక్షేటిపేటకు.., తాండూర్ ఎంపీవో అక్తర్ మొయినోద్దీన్ మందమర్రికి.., కన్నెపల్లి ఎంపీవో కే సతీశ్ రెడ్డి భీమారంకు.., వేమనపల్లి ఎంపీవో జీ అనిల్‌కుమార్ తాండూర్‌కు.., భీమిని ఎంపీవో కే విజయ్‌ప్రసాద్ దండేపల్లికి.., ఆసిఫాబాద్ జిలాల ఎంపీవో ఉమర్‌షరీఫ్ జన్నారంకు.., జన్నారం ఎంపీవో ఎస్ రమేశ్ రాజన్న సిరిసిల జిల్లాకు.., చెన్నూర్ ఎంపీవో బీ భీరయ్య రాజన్న సిరిసిల్లాకు బదిలీ అయ్యారు.

## ఉద్యోగోన్నతితో మరింత బాధ్యత



ఉద్యోగోన్నతి పొందిన వారితో ఎస్పీ

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూలై 23 : ఉద్యోగోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుందని కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలో పోలీస్ కార్యాలయంలో మంగళవారం హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐలుగా ఉద్యోగోన్నతి పొందిన మహమ్మద్ బషీరొద్దీన్, గులాం మక్సూద్ అహ్మద్, కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగోన్నతి పొందిన నాగరాజు, తిరుపతిని అభిందించారు. వారికి స్టార్స్‌ను తొడిగారు. ఆసిఫాబాద్ టౌన్ సీఐ సతీశ్, కాగజ్‌నగర్ రూరల్ సీఐ రాంబాబు, ఆర్ఐ అడ్మిన్ పెద్దయ్య, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు ఎంవీఎస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ కానిస్టేబుల్ జలపతి రావు ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి రూ.8 లక్షల భద్రత చెక్కును ఎస్పీ అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని, పోలీస్ శాఖ తరుపున అన్ని రకాల ప్రతిఫలాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏఎస్పీ ప్రభాకర్ రావు, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు విజయ్ శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూలై 23 : జిల్లాలో పారిశుధ్యం, అంటువ్యాధుల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఏపీఎంలకు నిర్వహించి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఎన్ఐఆర్‌డీపీఆర్ అసోసియేట్ ప్రొఫెసర్ రమేశ్, డైరెక్టర్ ఆఫ్ సస్టైనెబుల్ ఎన్విరాన్‌మెట్ ప్రమోద్ డబ్రాసేతో కలెక్టర్ హాజరయ్యారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు అంటు వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ప్రభుత్వ దవాఖానల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుతూ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎంపీటీసీ ముక్త, సుభాష్, నజీర్, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

చెన్నూర్/చెన్నూర్ టౌన్/చెన్నూర్ రూరల్, జూలై 23 : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల డీపీవో, చెన్నూర్ ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్ రావు పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ఎంపికైన స్థానిక హైస్కూల్‌ను సందర్శించారు. పనుల పురోగతిపై ఇరిగేషన్ ఏఈ చేతన్‌కు పలు సూచనలు, ఆదేశాలు చేశారు. పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలను తనిఖీ చేశారు. వసతుల కల్పన, భోజనం, వంటశాల, డైనింగ్ హాల్‌ను, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. మండల కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను సందర్శించారు. అనంతరం అంగ్రాజ్‌పల్లి పీహెచ్‌సీని సందర్శించారు. ఆరోగ్య సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీపీవో వెంట మండల పంచాయతీ అధికారి ఎండీ అజ్మత్ అలీ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 'బడి బాగులో నేను సైతం'



ప్లకార్డుతో ఉపాధ్యాయులు, గ్రామస్తులు

దండేపల్లి, జూలై 23 : గుడిరేవు ప్రాథమిక పాఠశాలలో 'బడి బాగులో నేను సైతం' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హెచ్ఎం బొలిశెట్టి బుచ్చన్న ఆలోచనకు గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం అనంతరం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హెచ్ఎం మాట్లాడుతూ గ్రామంలోని పెద్దలు, యువత, పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని, ఇందులో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలన్నారు. గ్రామస్తుల అనుభవం, సాయం కోసం 'బడి బాగులో నేను' అనే రిజిస్టర్ ఏర్పాటు చేశామని, అందులో మీ ఆలోచనను పంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు జంగిలి రాజు రూ.5వేలు, రాజన్న రూ.3వేలు, రెడ్డి, మహేశ్ తలో రూ.వేయి పాఠశాల అభివృద్ధికి విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు స్వరూప, రూం టూ రీడ్ లిట్రసీ ఫెసిలేటర్ మహేశ్, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కాగజ్‌నగర్, జూలై 23 : వర్షాలతో పట్టణ ప్రజలు ఆప్రమత్తంగా ఉండాలి, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ సూచించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని వార్డులను మంగళవారం సందర్శించారు. వర్షాల కారణంగా ధ్వంసమైన ఇండ్లు, పట్టణంలోని పారిశుధ్యాన్ని పరిశీలించారు. అనంతరం కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో స్వశక్తి మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్, జూలై 23 : పెద్దవాగు, ప్రాణహిత పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాగజ్‌నగర్ డీఎల్పీవో సురేశ్ బాబు అన్నారు. పెద్దవాగు వరద ఉధృతి, అప్రోచ్ రోడ్‌పై ఏర్పడిన గుంతలను పరిశీలించారు. హెచ్చరికల రిబ్బన్ ఏర్పాటు చేయించారు. అనంతరం పెద్దవాగు వంతెనపై నుంచి రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులకు తగు సూచనలను చేశారు. ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

వేమనపల్లి, జూలై 23 : నీల్వాయి జీపీ పరిధి మామడకు వెళ్లే దారిలో వాగుపై తాత్కాలిక వంతెన వర్షాలకు కొట్టుకుపోయింది. కాగా, ఇన్‌చార్జి ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం వర్షానికి కూలిన పలువురి ఇండ్లను కార్యదర్శి అశోక్‌తో పరిశీలించారు. ఆ తర్వాత కల్లెంపల్లిలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలను సందర్శించారు. అమ్మ ఆదర్శ కమిటీ పనులను పరిశీలించారు. కార్యదర్శి సుదర్శన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

మంచిర్యాల అర్బన్, జూలై 23 : వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో అనిత అన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని పోస్టుమెట్రిక్ బాలుర, ఎస్సీ బాలుర, మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల, మైనారిటీ విద్యార్థుల వసతి గృహాలతో పాటు, హాజీపూర్ మండలంలోని బాబర్ నగర్ వసతిగృహాల్లో మంగళవారం దోమల నివారణ ముందు పిచికారీ చేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్‌యూనిట్ అధికారి నాందేవ్‌తో పర్యవేక్షించి, పలు సూచనలు చేశారు. ఆయా వసతి గృహాల పర్యవేక్షణ అధికారులు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'రైతు నేస్తం'తో ఎంతో మేలు

నెన్నెల, జూలై 23 : రైతు వేదికల్లో ప్రతీ మంగళవారం నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం రైతులకు ఎంతో మేలు చేస్తుందని మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారిణి కల్పన సూచించారు. మండలంలోని చిత్తాపూర్ రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంగళవారం పాల్గొన్నారు. రైతు నేస్తం ద్వారా వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు రైతులకు కావాల్సిన సలహాలు, సూచనలను అందిస్తాన్నారు. ఏదైనా సమాచారం కావాలంటే లైవ్ ద్వారా వారిని అడిగి తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం జోగాపూర్‌లో పంటల నమోదును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఇంతియాజ్, ఏవో శ్రీకాంత్, ఏఈవోలు రాంచందర్, సుప్రజ, మోనిక, రైతులు పాల్గొన్నారు.

మందమర్రి రూరల్, జూలై 12 : రైతు భీమా కోసం రైతులు దరకాస్తు చేసుకోవాలని డీఏవో కల్పన సూచించారు. మండలంలోని శంకర్పల్లి జీపీ పరిధిలో సంగ్రోన్ పల్లె వద్ద రైతు వేదికలో రైతు బీమాపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే పంట రుణమాఫీ దరఖాస్తులు స్వీకరించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, రైతులు ఉన్నారు.

జన్నారం, జూలై 23 : జన్నారంలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వీసీలో ఏవో సంగీత, విస్తర్ణ అధికారులు అక్రముల్లా, త్రీసంధ్య పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, జూలై 23 : బాలాజీ అనుకోడ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి రామకృష్ణ రైతులకు పంటల సాగుపై పలు సూచనలు చేశారు. ఏఈవోలు శ్రీలత, విజయ్, వెంకటేశ్, శ్రీనివాస్, కృపామణి, హెబ్జీబా, రైతులు పాల్గొన్నారు.

## రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ

చింతలమానేపల్లి/వాంకిడి/వేమనపల్లి, జూలై 23 : కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ (జూన్ 28 వరకు) వచ్చిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని చింతలమానేపల్లి, వాంకిడి, వేమపల్లి మండలాల వ్యవసాయ అధికారులు శ్రీలత, విజయ్, కృపామణి, హెబ్జిబా, వెంకటేశ్ రాజేశ్వర్, వీరన్న తెలిపారు. 18 నుంచి 59 ఏండ్లలోపు వారు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో సంబంధిత ఏఈఓలను సంప్రదించాలని సూచించారు.

## నవోదయలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కాగజ్‌నగర్, జూలై 23 : కాగజ్‌నగర్ పట్టణంలోని జవహార్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆరోతరగతి ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కే పార్వతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 16 వరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని, వచ్చే ఏడాది జనవరి 18న పరీక్ష ఉంటుందని వివరించారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సిర్పూర్(టీ)లో వర్షం

సిర్పూర్(టీ), జూలై 23 : సిర్పూర్(టీ) మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపిలేని వర్షం కురిసింది. లోతట్టు ప్రాంత కాలనీల్లో వర్షపు నీరు చేరింది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెన్‌గంగా పరీవాహక మాకిడి, జక్కాపూర్, హుడ్కులీ, వెంకట్రావ్‌పేట్, పారిగాం, లోనవెల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. సిర్పూర్(టీ)-చీలపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలోని కల్వర్టు రెండు రోజుల క్రితం తెగిపోవడంతో చీలపల్లి, మేడిపల్లి జీపీ పరిధిలోని గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోయింది. అయినా అధికారులు మరమ్మతులలు చేపట్టకపోవడంతో ప్రయాణికులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి, పనులను చేపట్టాలని చీలపల్లి, మేడిపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

## 'రైతులకు పరిహారం ఇప్పిస్తాం'

కోటపల్లి, జూలై 22 : ప్రాణహిత ప్రవాహం వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పిస్తామని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ అన్నారు. మండలంలోని దేవులవాడ, అన్నారం, సిర్సా, ఆలుగామ, జనగామ గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించి, నీట మునిగిన పంటలను పరిశీలించారు. పంట నష్టంపై ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడనని, సర్వే చేయాలని ఇప్పటికే కలెక్టర్‌ను ఆదేశించినట్లు వివరించారు. మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గొడిశెల బాపురెడ్డి, మాజీ సర్పంచ్ గట్టు లక్ష్మణ్ గౌడ్, మండల నాయకులు గంగుల సీతారాం రెడ్డి పాల్గొన్నారు.

## బురద కష్టాలు తీర్చండి మహాప్రభో..



బురద నుంచి నడుచుకుంటూ వెళ్తున్న ఉపాధ్యాయులు

దండేపల్లి, జూలై 23 : దండేపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీకి వెళ్లే దారిలో బురదరోడ్డు కష్టాలు తీర్చండి అంటూ విద్యాలయ సిబ్బంది వేడుకుంటున్నారు. మండల కేంద్రం నుంచి కేజీబీవీ వరకు బీటీ రోడ్డు పూర్తిగా లేదు. సుమారు కిలోమీటరు మేర మట్టి రోడ్డు వర్షానికి చిత్తడిగా మారింది. విద్యాయానికి వచ్చేందుకకు విద్యార్థుల తలిలదండ్రులు, సిబ్బందికి బురద కష్టాలు తప్పడం లేదు. విద్యాలయం వరకు వాహనాలు వెళ్లకపోవడంతో అదే దారిగుండా నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తున్నదని వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్య పరిష్కరించాలనివేడుకుంటున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

జన్నారం, జూలై 23 : కలమడుగులోని 1,2,3 అంగన్‌వాడీ కేంద్రాలను లక్షెట్టిపేట ఐసీడీఎస్ సీడీపీవో రేష్మ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం వంట చేస్తున్నారా.., లేదా.. అని తెలుసుకున్నారు. ప్రీ స్కూల్ టైం టేబుల్ పాటిస్తున్నారా అని సిబ్బందిని అడిగారు. ఆరోగ్య లక్ష్మి ద్వారా అందించే వన్ డే మిడ్ డే మీల్స్ పొందాలని గర్భిణులు, బాలింతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కవిత, టీచర్లు పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ చేయాలి

జన్నారం, జూలై 23 : రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కలెందర్ అలీఖాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సీపీఐ నాయకులు దేవి పోచన్న, చాడ మహేందర్‌రెడ్డి, బియ్యాల రాజేశం, మండల కార్యదర్శి దాసరి తిరుపతి, కన్వీనర్ మామిడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మంచిర్యాలటౌన్, జూలై 23 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా ఈ నెల 24న నస్పూర్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు తెలిపారు. ఉదయం 10:30 గంటలకు రక్తదాన శిబిరం ఉంటుందని, అనంతరం మండల, పట్టణ కార్యాలయాల్లో జన్మదిన వేడుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, రక్తదానం చేయాలని కోరారు.

చెన్నూర్, జూలై 23 : బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రక్తదాతలు పాల్గొనాలని కోరారు. మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల పరిధిలోని గ్రామ, మండల, మున్సిపాలిటీల్లోని పార్టీ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించాలని సూచించారు.

## వేగవంతం చేయాలి

మందమర్రి, జూలై 23: ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నర్సరీ, డంప్ యార్డులు, డ్రైనేజీలను, రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్య పనులు, దోమల నివారణ, వన మహోత్సవం, వర్షాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఏఈ అచ్యుత్, చైర్‌పర్సన్ జంగం కళ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నస్పూర్, జూలై 23 : కేంద్రీయ విద్యాలయాల్లో వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు కృషిచేయాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో కేంద్రీయ విద్యాలయం అధికారులతో సమావేశం నిర్వహించారు. డీఈవో యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చక్రపాణి, డీఎంహెచ్‌వో అనిత, కృష్ణరావు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా సంపత్

మంచిర్యాలటౌన్, జూలై 23: మంచిర్యాల మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్‌గా బీ సంపత్ నియమితులయ్యారు. హైదరాబాద్ జీహెచ్‌ఎంసీ నుంచి ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఆర్ సత్యనారాయణను నిజామాబాద్ కార్పొరేషన్‌కు, రామగుండం మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ బీ శ్యాంసుందర్‌ను, మందమర్రి మున్సిపాలిటీ సూపర్‌వైజర్ బీ రాజ్‌కుమార్‌ను మంచిర్యాలకు బదిలీ చేశారు.

## 2న రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలు

బెల్లంపల్లి, జూలై 23 : రాష్ట్ర క్యారమ్స్ అసోసియేషన్ సౌజన్యంతో నిజామాబాద్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో అదే జిల్లా భీంగల్‌లోని జేబీఎన్ గార్డెన్స్‌లో ఆగస్టు 2, 3, 4 తేదీల్లో రాష్ట్రస్థాయి సీనియర్ ర్యాంకింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి రాచకట్ల బాలరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి తనుగుల రాజన్న తెలిపారు. పురుషులు, మహిళల విభాగాల్లో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈ నెల 30వ తేదీలోగా తమ ఎంట్రీలను పంపాలని సూచించారు.

## వర్షంతో రైతుల హర్షం

వాంకిడి, జూలై 3 : మండలంలో కురుస్తున్న వర్షాలపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో పలు రకాల పంటలు సాగు చేసేందుకు విత్తనాలు వేసినా సరైన వర్షాలు లేకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. అడపాదడపా కురిసినా, ఆశించిన స్థాయిలో పడకపోవడంతో పంటలకు ఇబ్బందులు తలెత్తుతాయని ఆవేదన చెందారు. తాజాగా కురుస్తున్న వర్షాతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తున్నది. పత్తి, కంది పంటలు, పలు గ్రామాల్లో వరినారు పోసుకున్న రైతులు సరైన సమయంలో వర్షం కురిసిందని సంతోషపడుతున్నారు.

## సైబర్ మోసాలపై అవగాహన

కాసిపేట, జూలై 23 : సైబర్, ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని కాసిపేట ఏఎస్ఐ బూర రవీందర్ సూచించారు. కాసిపేట మండలం దుబ్బగూడెంలో మంగళవారం గ్రామస్తులతో పాటు ఓపెన్ కాస్ట్ వద్ద కార్మికులకు వేర్వేరుగా సైబర్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విధిగా మొక్కలు నాటాలి

లక్సెట్టిపేట, జూలై 23 : ప్రతి ఒక్కరూ విధిగా తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలని లక్సెట్టిపేట మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య సూచించారు. మున్సిపాలిటీలోని 11వ వార్డులో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్, కో ఆప్షన్ సభ్యుడు నూనె ప్రవీణ్, మాజీ వార్డు సభ్యుడు ముత్తె తిరుపతి, సిబ్బంది కట్ల రాకేశ్, శ్రీదేవి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

జైపూర్, జూలై 23 : జైపూర్ మండలం ఇద్దారం వద్ద గల ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మైదాబండ గ్రామానికి చెందిన మచ్చ అజయ్ (24) అక్కడిక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. అజయ్ మెట్‌పల్లిలోని హ్యాందాయ్ కారు షోరూంలో ఏసీ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. విధులు ముగించుకొని తన స్వగ్రామం మైదాబండకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ముందు వెళ్తున్న లారీని అతివేగంగా ఢీ కొట్టాడు. తీవ్ర గాయాలవడంతో అక్కడిక్కక్కడే మృతి చెందాడు. తండ్రి లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాలటౌన్, జూలై 23 : మంచిర్యాలలోని రాంచెరువు కట్టపై సమస్యలను వెంటనే పరిష్కరించాలని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య కోరారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. కట్టపై పోచమ్మ గుడి వద్ద ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేయాలని, చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు పూర్తిచేయాలని కోరారు.

## నాణ్యమైన భోజనం అందించాలి

జన్నారం, జూలై 23 : గిరిజన బాలికల అశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్రం ఈశ్వరీబాయి పేర్కొన్నారు. కవ్వాల్ బాలికల అశ్రమ పాఠశాలను మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధనపై 9, 10వ తరగతి బాలికలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు శైలజ, విద్యార్థులు తెలిపిన కొన్ని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.